**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : నవంబర్ 15, 2016.

# గ్రామ పంచాయతీలకు విద్యుత్ సరఫరా నిలిపివేయొద్దు

రాష్ట్రంలో విద్యుత్ బకాయిలు చెల్లించని పంచాయతీలకు వచ్చే నెల నుండి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. అన్ని గ్రామ పంచాయతీలకు యదావిధిగా విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, సౌకర్యాలు కలిగించడానికి అవసరమైన నిధులు స్థానిక సంస్థలవద్ద అందుబాటులో లేవు. రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ బద్దంగా స్థానిక సంస్థలకు బదిలీ చేయాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో పంచాయతీల ఆర్థిక పరిస్థితి దిగజారింది. ఫలితంగా అనేక పంచాయతీలు విద్యుత్ బిల్లుల బకాయిలు పడ్డాయి. బకాయిలు చెల్లించేవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడమంటే రక్షిత మంచినీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. అందువల్ల గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వమే నిధులు విడుదల చేసి విద్యుత్ బకాయిలు చెల్లించాలి. పంచాయతీలకు విద్యుత్ సరఫరా యధావిధిగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తోంది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి